



# రాజ్యాధికారమే పరమావధిగా గౌడ్‌లు ముందుకు సాగాలి

**43 వ కార్తీక వన భోజన కార్యక్రమంలో వక్తలు**

**ఐక్యంగా ముందుకు సాగుదాం: మంత్రి పొన్నం ప్రభాకర్ గౌడ్**

**చదువుతోనే ప్రగతి: పిసిసి చీఫ్ మహేష్ కుమార్ గౌడ్**

**కోలాహలంగా వనభోజన కార్యక్రమాలు**

**ఉత్సాహంగా ఆటల పోటీలు**

హైదరాబాద్, రోమింగ్ న్యూస్: రాజకీయాలకు అతీతంగా గౌడులు ఐక్యంగా ముందుకు సాగాలని రాష్ట్ర బీసీ సంక్షేమ రవాణా శాఖల మంత్రి పొన్నం ప్రభాకర్ గౌడ్ అన్నారు. గోపా 43వ వనభోజనాల కార్యక్రమానికి ఆయన ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు. సభకు గోపా రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ బండి సాయన్న గౌడ్ అధ్యక్షత వహించారు. కార్యక్రమంలో మాజీ మంత్రులు శ్రీనివాస్ గౌడ్ ,రాజేశం గౌడ్ , మాజీ మండలి చైర్మన్ స్వామి గౌడ్, మాజీ ఎంపీ డాక్టర్ బూర నర్సయ్య గౌడ్, గీత పారిశ్రామిక కార్పొరేషన్ మాజీ చైర్మన్ పల్లె రవికుమార్ గౌడ్, మాజీ ఎమ్మెల్యేలు కే. సత్యనారాయణ ఇతర ముఖ్య నేతలు, గౌడ అఫిషియల్ అండ్ ప్రొఫెషనల్స్ అసోసియేషన్ ప్రతినిధులు పాల్గొన్నారు.

మంత్రి పొన్నం ప్రభాకర్

కార్తీకమాస వనభోజనాల సందర్భంగా గోపా ప్రతినిధులకు శుభాకాంక్షలు తెలిపారు. గోపా ను విస్తరించాలని కోరారు. ప్రతి గౌడ బిడ్డ గోపా లో సభ్యుడుగా ఉండాలన్నారు. ఇటువంటి వేదికల ద్వారా మన బలప్రదర్శన చేసుకోవాలని సూచించారు...కార్తీక వనభోజనాలు కుటుంబాలతో కలిసి చేసుకోవాలని పిలుపునిచ్చారు. కలిసి ఉంటేనే ఏదైనా సాధ్యమైన విషయాన్ని గౌడ కులస్తులంతా గమనించాలని కోరారు ఎట్టి పరిస్థితుల్లోనూ ఐక్యతను విడరాదని చెప్పారు.

### చదువుతోనే ప్రగతి సాధ్యం: పీసీసీ చీఫ్ మహేష్ కుమార్ గౌడ్

గౌడులు తమ బిడ్డలను ఎక్కువగా చదివించేందుకు దృష్టి పెట్టాలి చదువుతూనే ప్రగతి సాధ్యం... సమాజంలో గౌడలు ఎదగాలన్న వారిలో మార్పు రావాలన్న సమాజం వికాసం వైపుకు వెళ్లాలన్న గౌడ్ తమ బిడ్డలకు అత్యున్నతమైన విద్యలను అందించాలని పిలుపునిచ్చారు. సమాజం మార్పు చెందాలంటే గౌడులు చాలా ప్రముఖ పాత్ర పోషిస్తారని చెప్పారు. గౌడులు



భారతదేశంలో అనేక చోట్ల రాజ్యాధికారాలను సక్రమంగా సమగ్రంగా నిర్వహించిన చరిత్ర ఉన్నదని చెప్పారు. అలాంటి గౌడులు తమ హక్కుల సాధన కోసం ఒక్కటిగా ఉండాల్సిన అవసరం ఉన్నదని చెప్పారు. ఈ కార్యక్రమంలో ప్రసంగించిన మాజీ మంత్రి వి శ్రీనివాస్ గౌడ్ గీత కార్పొరేషన్ మాజీ చైర్మన్ పల్లె రవికుమార్ గౌడ్ డా. చెరుకు సుధాకర్ గౌడ్, బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు జాజుల శ్రీనివాస్ గౌడ్ లు మాట్లాడుతూ రాజ్యాధికారమే పరమావధిగా గౌడులు ఒకటి కావాల్సిన అవసరం ఉన్నదని చెప్పారు. ప్రస్తుతం కులగణన జరుగుతున్నదని అందరూ పాల్గొని విజయవంతం చేయాలని వారు పిలుపునిచ్చారు. రాష్ట్ర జనాభాలో 40 నుంచి 50 లక్షల జనాభా గౌడులు ఉంటారని, జనాభా దామాషా ప్రకారం చట్టసభలలో గౌడులకు రావాల్సిన వాటా కోసం ప్రతి ఒక్కరూ చైతన్యంతో ముందుకు నడవాల్సిన అవసరం ఉన్నదని చెప్పారు. ఎమ్మెల్యేలు, ఎంపీలు, స్థానిక సంస్థల పదవులు కాదు ఏకంగా బీసీ ముఖ్యమంత్రి కావాల్సిన అవసరం ఉన్నదని వారు పునరుద్ఘాటించారు. ఎప్పుడైతే బీసీ ముఖ్యమంత్రి అవుతారో అప్పుడు మాత్రమే గౌడలకు న్యాయం జరుగుతుందని తెలంగాణ రాష్ట్రానికి న్యాయం జరుగుతుందని వారు చెప్పారు. ఎక్కడ ఉన్న గౌడులు తమ యొక్క సమయాన్ని వెచ్చించి గౌడ చైతన్యం కోసం పాటుపడాలని వారు ఈ సందర్భంగా పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో గౌడ నాయకులు ఎలికట్టే విజయకుమార్ గౌడ్, పల్లె లక్ష్మణ్ గౌడ్, గౌడ్ హాస్టల్ అధ్యక్షులు చక్రవర్తి గౌడ్, సుదగాని హరి శంకర్ గౌడ్ ఆయా జిల్లాల జిల్లా అధ్యక్షులు, గోపా రాష్ట్ర అధ్యక్షులు బండి సాయన్న గౌడ్, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జివి శ్రీనివాస్ గౌడ్, కోశాధికారి మొగిలి రఘునాథ్ గౌడ్, రాష్ట్ర ఉపాధ్యక్షులు ముద్దగౌని రామ్మోహన్ గౌడ్ గొట్టిపర్తి భాస్కర్ గౌడ్ కుర్రముల యాదగిరి గౌడ్ బత్తిని సత్యనారాయణ గౌడ్, కుర్మిల చంద్రశేఖర్ గౌడ్ పాల్గొన్నారు.

రిసెప్షన్ కమిటీ సభ్యులు రామ్మోహన్ గౌడ్ పద్మా గౌడ్, శ్రీదేవి గౌడ్, బాలస్వామి విక్రమ్ గౌడ్, దీప్తి గౌడ్, ఎన్రోల్మెంట్ కమిటీ శ్రీనివాస్ గౌడ్ (బోనగిరి) సైదులు గౌడ్, డాక్టర్ రంజిత్ గౌడ్, శ్రీరామ్ శ్రీనివాస్ గౌడ్,

### స్టేజి కమిటీ సభ్యులు

బత్తిని సత్యనారాయణ గౌడ్, కళ్యాణ్ చక్రవర్తి గౌడ్, చంద్రప్రకాష్ గౌడ్ సాంస్కృతిక కార్యక్రమాల ఇన్చార్జి ఇన్చార్జి బత్తిని వినయ్ కుమార్ గౌడ్, ఫుడ్ కమిటీ..మధుసూదన్ గౌడ్,రామ్నాథ్ గౌడ్, మొగిలి గౌడ్ , ఊట్కూరి లింగం గౌడ్, తాళ్లపల్లి రామకృష్ణ గౌడ్,

### స్పోర్ట్స్ కమిటీ సభ్యులు

కుర్రేమిల యాదగిరి గౌడ్, ముకురాల చంద్రశేఖర్ గౌడ్,

### మీడియా కమిటీ సభ్యులు

గొట్టిపర్తి భాస్కర్ గౌడ్, కుర్మిళ చంద్రశేఖర్ గౌడ్, పండరి గౌడ్, చెక్కిళ్ల మధుసూదన్ గౌడ్, గుర్రం సురేష్ గౌడ్,

### శాలువా కమిటీ సభ్యులు

మీరయ్య గౌడ్, గురువయ్య గౌడ్,

### ఫోటో మేనేజ్మెంట్ కమిటీ.

కోలా రాజేష్ గౌడ్, రాపర్తి సురేష్ గౌడ్, చీకూరి సత్యం గౌడ్, కుర్మిళ చంద్రశేఖర్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

















ప్రతి అక్షరం - ప్రజల కోసం
రోమింగ్ న్యూస్
తెలుగు దినపత్రిక
Roaming News





## సూర్యతో శ్రియ ప్రత్యేక పాట


తమిళ అగ్రకథానాయకుడు సూర్య ప్రధాన పాత్రలో నటిస్తున్న చిత్రం 'సూర్య 44' (వర్కింగ్ టైటిల్). కార్తీక్ సుబ్బరాజు దీన్ని తెరకెక్కిస్తున్నారు. పూజా హెగ్డే కథానాయిక. ప్రేమ, యుద్ధం నేపథ్యంలో తీర్చిదిద్దుతున్న ఈ చిత్రంలో సూర్యతో కలిసి శ్రియ స్టెప్పులు వేయనుందంటూ కొన్ని రోజులుగా వార్తలు వస్తోన్న సంగతి తెలిసిందే. తాజాగా ఈ విషయాన్ని ధృవీకరిస్తూ.. ఈ పాట గురించి కొన్ని ఆసక్తికర విషయాలను పంచుకుందామె. "నేను సూర్య సినిమాలో ఒక ప్రత్యేక గీతంలో ఆడిపాడాను. దీని కోసం గోవాలో ప్రత్యేకంగా ఓ సెట్‌ను నిర్మించారు. ఇందులో ఆయనతో కలిసి నేను వేసిన స్టెప్పులు ప్రేక్షకులను ఆశ్చర్యపరుస్తూ, ఉర్రూతలూగించేలా ఉంటాయి. డిసెంబరులో ఈ పాటను విడుదల చేయడానికి సన్నాహాలు చేస్తున్నార"ని చెప్పుకొచ్చింది. చిత్రీకరణ పూర్తి చేసుకున్న ఈ సినిమా వచ్చే ఏడాది ఏప్రిల్ 10న విడుదల కానుంది.

### ఆ వార్తల్లో ఎలాంటి

## నిజం లేదు

### దీపికా పదుకొణె

బాలీవుడ్ స్టార్ హీరోయిన్ దీపికా పదుకొణె చివరిగా 'కల్కి2898ఏడీ' సినిమాలో నటించింది. ఆ తర్వాత ప్రెగ్నెన్సీ కారణంగా సినిమాలకు దూరం అయింది. అయితే దీపికా నటించిన మూవీ 'సింగం అగైన్' నవంబర్ 1న విడుదలై పాజిటివ్ టాక్‌ను సొంతం చేసుకుంది. తాజాగా, ఓ ఇంటర్వ్యూలో పాల్గొని ఆసక్తికర కామెంట్స్ చేసింది. "జీవితం అంటే అనుభవాల సమాహారం. అందులో కొన్ని చేదుగా ఉంటే, కొన్ని తీపిగా ఉంటాయి. ప్రస్తుతం నేను అమ్మగా తీయనైన అనుభూతిని ఎంజాయ్ చేస్తున్నాను. ఇక నటిగా నా బాధ్యతను నిర్వర్తించాల్సిన సమయం ఆసన్నమైంది. అందుకే ఓవైపు కథలు కూడా వింటున్నా. 'కల్కి2898 ఏడి' తర్వాత సౌత్ నుంచి కొన్ని ఆఫర్లు వచ్చాయి. కానీ నా స్థాయికి తగ్గట్టుగా అవి లేవు. అందుకే నేను అంగీకరించడం లేదు. అయితే గత కొద్ది రోజుల నుంచి కొన్ని వార్తలు చూస్తున్నాను. అందులో నేను పారితోషికం ఎక్కువగా డిమాండ్ చేస్తున్నానని ఓ వార్త బాగా ట్రోల్ అవుతున్నది. కానీ ఇందులో ఎలాంటి నిజం లేదు దయచేసి ప్రచారం చేయకండి. 'కల్కి2898 ఏడీ'కి ఏకంగా 10 కోట్లు తీసుకున్నాను అని రాస్తున్నారు. అవాస్తవాలు ప్రచారం చేయడం వల్ల వాళ్లకు వచ్చేదేంటో నాకైతే అర్థం కావడం లేదు. కథ, పాత్ర నచ్చితే.. రెమ్యునరేషన్ గురించి నేను పట్టించుకోనని నాతో వర్క్ చేసిన నిర్మాతలకు తెలుసు" అని చెప్పుకొచ్చింది.






### ఓటీటీలో దూసుకుపోతున్న

## హెబ్బా పటేల్ రొమాంటిక్ థ్రిల్లర్..

హెబ్బా పటేల్, సుమన్ ఊట్కూరు జంటగా నటించిన చిత్రం 'సందేహం'. ఊరికి ఉత్తరాన సినిమా ఫేమ్ సతీష్ పరమవేద ఈ సినిమాకు దర్శకత్వం వహించారు. విష్ణు వర్షిణి క్రియేషన్స్ బ్యానర్‌పై సత్యనారాయణ పర్చా నిర్మాతగా లవ్ అండ్ ఎంగేజ్ థ్రిల్లర్‌గా ఈ చిత్రాన్ని నిర్మించారు. థియేటర్లో ఈ మూవీకి మంచి రెస్పాన్స్ వచ్చింది. అయితే 'సందేహం' రీసెంట్‌గానే ఈటీవీ విన్‌లో స్ట్రీమింగ్ అందుబాటులోకి వచ్చింది. ఓటీటీలోనూ 'సందేహం' సినిమా మంచి రెస్పాన్స్ దక్కించుకుంది. హెబ్బా పటేల్ నటనకు ఆడియన్స్ ఫిదా అవుతున్నారు. ఈ వారం రిలీజ్ అయిన చిత్రాల్లోకెల్లా 'సందేహం' అందరినీ ఆకట్టుకుని ఓటీటీలో టాప్‌లో ట్రెండ్ అవుతోంది. ఈ సినిమాలో శ్వేతా వర్మ, రాశిక శెట్టి, శుభ శ్రీ రాయగురు, శ్రీనివాస్ భోగి రెడ్డి, సుందర్ రావు పర్చా, చంద్రశేఖర్ తదితరులు కీలక పాత్రలు పోషించారు. ఇందులో అన్ని పాత్రలకు తగిన ప్రాధాన్యం ఉండటంతో ప్రేక్షకులను ఆకట్టుకుంటుంది. ఈ మూవీకి ప్రవీణ్ వనమాలి సినిమాటోగ్రఫీ, వెంకట ప్రభు ఎడిటింగ్ మేజర్ అట్రాక్షన్‌గా నిలిచాయి. సుభాష్ ఆనంద్ సంగీతం ఆడియెన్స్‌ను మెప్పించింది. ప్రజెంట్ 'సందేహం' మూవీ ట్రెండింగ్‌లో ఉంది.

Printed, published and owened by GOTTIPARTHI MADHURI, printed at MADHURI OFFSET PRINTERS H.NO 3-133, BC colony yadagirigutta, dist : Yadadri Buvanagiri pin : 508115, Ts Publictions at Madhuri publications. Editor : GOTTIPARTHI BHASKER. RNA TELTEL /2021/80986